(e) $Ca\underline{O}_2$

$1(+2) + 2(x) = 0 \Rightarrow 2x = -2$

$\Rightarrow x = {}^{-2}/_{2}. \Rightarrow x = -1.$

$\therefore$ కాల్షియం ఆక్సీకరణ సంఖ్య = −1.

(f) $Na\underline{B}H_4$

$1(+1) + x + 4(-1) = 0$

$1 + x - 4 = 0 \Rightarrow x - 3 = 0 \Rightarrow x = +3.$

$\therefore$ బోరాన్ ఆక్సీకరణ సంఖ్య = +3.

(g) $H_2\underline{S}_2O_7$

$2(+1) + 2(x) + 7(-2) = 0$

$2 + 2x - 14 = 0 \Rightarrow 2x - 12 = 0$


$\Rightarrow x = {}^{12}/_{2}. \Rightarrow x = +6.$

$\therefore$ సల్ఫర్ ఆక్సీకరణ సంఖ్య = +6.

**10. కింది ఆక్సీకరణ-క్షయకరణ చర్యను అయాన్-ఎలక్ట్రాన్ పద్ధతి ద్వారా తుల్యం చేయండి.**

**$MnO_4^-{}_{(జల)} + I^-{}_{(జల)} \rightarrow MnO_{2(ఘ)} + I_{2\,(ఘ)}$ క్షార యానకంలో**

జ. సంక్షిప్త అయానిక సమీకరణం




ఆక్సీకరణ అర్ధ చర్య (OHR)

$I^- \rightarrow I_2$

O, H తప్ప మిగిలిన మూలకాలను తుల్యం చేయగా

$2\,I^- \rightarrow I_2$

ఆక్సిజన్ పరమాణువులను తుల్యం చేయగా

$2\,I^- \rightarrow I_2$

హైడ్రోజన్ పరమాణువులను తుల్యం చేయగా

$2\,I^- \rightarrow I_2$

ఆవేశాలను తుల్యం చేయగా

$(2\,I^- \rightarrow I_2 + 2e^-) \times 3$

$6\,I^- \rightarrow 3\,I_2 + 6e^-$

క్షయకరణ అర్ధ చర్య (RHR)

$MnO_4^- \rightarrow MnO_2$

O, H తప్ప మిగిలిన మూలకాలను తుల్యం చేయగా

$MnO_4^- \rightarrow MnO_2$

ఆక్సిజన్ పరమాణువులను తుల్యం చేయగా

$MnO_4^- \rightarrow MnO_2 + 2\,H_2O$

హైడ్రోజన్ పరమాణువులను తుల్యం చేయగా

$MnO_4^- + 4\,H_2O \rightarrow MnO_2 + 2\,H_2O + 4\,OH^-$

ఆవేశాలను తుల్యం చేయగా


$(MnO_4^- + 4H_2O + 3e^- \rightarrow MnO_2 + 2H_2O + 4OH^-) \times 2$

$2MnO_4^- + 8H_2O + 6e^- \rightarrow 2MnO_2 + 4H_2O + 8OH^-$

**12. కింది ఆక్సీకరణ-క్షయకరణ చర్యను అయాన్-ఎలక్ట్రాన్ పద్ధతి ద్వారా తుల్యం చేయండి.**

**$H_2O_{2(జల)} + Fe^{2+}_{(జల)} \rightarrow Fe^{3+}_{(జల)} + H_2O_{(ద్ర)}$ ఆమ్లద్రావణంలో**

జ. సంక్షిప్త అయానిక సమీకరణం




ఆక్సీకరణ అర్థ చర్య (OHR)

$Fe^{2+} \rightarrow Fe^{3+}$

ఆవేశాలను తుల్యం చేయగా

$(Fe^{2+} \rightarrow Fe^{3+} + e^-) \times 2$

$2\ Fe^{2+} \rightarrow 2\ Fe^{3+} + 2\ e^-$

క్షయకరణ అర్థ చర్య (RHR)

$H_2O_2 \rightarrow H_2O$

ఆక్సిజన్ పరమాణువును తుల్యం చేయగా

$H_2O_2 \rightarrow H_2O + H_2O$

హైడ్రోజన్ పరమాణువులను తుల్యం చేయగా

$H_2O_2 + 2\ H^+ \rightarrow 2\ H_2O$

ఆవేశాలను తుల్యం చేయగా

$H_2O_2 + 2\ H^+ + 2\ e^- \rightarrow 2\ H_2O$

రెండు అర్థ చర్యలను కలపగా

$$2\ Fe^{2+} \rightarrow 2\ Fe^{3+} + 2\ e^-$$

$$\underline{H_2O_2 + 2\ H^+ + 2\ e^- \rightarrow 2\ H_2O}$$


$$H_2O_2 + 2\ Fe^{2+} + 2\ H^+ \rightarrow 2\ Fe^{3+} + 2\ H_2O$$

$\therefore$ తుల్య సమీకరణం $H_2O_2 + 2\ Fe^{2+} + 2\ H^+ \rightarrow 2\ Fe^{3+} + 2\ H_2O$

**13. కింది ఆక్సీకరణ-క్షయకరణ చర్యను అయాన్-ఎలక్ట్రాన్ పద్ధతి ద్వారా తుల్యం చేయండి.**

**$Cr_2O_7^{2-}{}_{(జల)} + SO_{2(వా)} \rightarrow Cr^{+3}_{(జల)} + SO_4^{2-}{}_{(జల)}$ ఆమ్లద్రావణంలో**

జ. సంక్షిప్త అయానిక సమీకరణం



**22. లీచాట్‌లియర్ సూత్రం వివరించండి. సమతాస్థితిని ప్రభావితంచేసే అంశాలను వివరించండి.**

జ. **లీచాట్‌లియర్ సూత్రం:** సమతాస్థితిలో గల ఒక వ్యవస్థ సమతాస్థితిని ప్రభావితంచేసే అంశాలైన గాఢత, పీడనం లేదా ఉష్ణోగ్రతలను మార్పుచేస్తే ఆ మార్పు ప్రభావం తగ్గించేవైపుకు లేదా రద్దుపరిచే వైపుకు సమతాస్థితి స్థానం జరుగుతుంది.

**సమతాస్థితిని ప్రభావితంచేసే అంశాలు**

1. **గాఢత:** క్రియాజనకాల గాఢతను పెంచినాగానీ లేదా క్రియాజన్యాల గాఢతను తగ్గించినాగానీ సమతాస్థితి పురోగామి దిశలో జరిగి పురోగామిచర్య ప్రోత్సహించబడుతుంది.
   క్రియాజనకాల గాఢతను తగ్గించినా గానీ లేదా క్రియాజన్యాల గాఢతను పెంచినా గానీ, సమతాస్థితి తిరోగామి దిశలో జరిగి తిరోగామి చర్య ప్రోత్సహించబడుతుంది.
2. **పీడనం:** సమతాస్థితిలో ఉన్న వ్యవస్థపై పీడనాన్ని పెంచితే ఘనపరిమాణాల సంఖ్య లేదా మోల్‌ల సంఖ్య తగ్గేవైపుకు సమతాస్థితి జరుగుతుంది.
   సమతాస్థితిలో ఉన్న వ్యవస్థపై పీడనాన్ని తగ్గిస్తే ఘనపరిమాణాల సంఖ్య లేదా మోల్‌ల సంఖ్య పెరిగే వైపుకు సమతాస్థితి జరుగుతుంది.
3. **ఉష్ణోగ్రత:** సమతాస్థితిలో ఉన్న వ్యవస్థపై ఉష్ణోగ్రతను పెంచితే, ఉష్ణాన్ని గ్రహించేవైపుకు సమతాస్థితి జరుగుతుంది. అనగా ఉష్ణగ్రాహ్యకచర్య ప్రోత్సహించబడుతుంది.
   సమతాస్థితిలో ఉన్న వ్యవస్థపై ఉష్ణోగ్రతను తగ్గిస్తే ఉష్ణం విడుదలయ్యే వైపుకు సమతాస్థితి జరుగుతుంది. అనగా ఉష్ణమోచక చర్య ప్రోత్సహించబడుతుంది.

**23. అమ్మోనియా పారిశ్రామిక తయారిలో లీచాట్‌లియర్ సూత్రం ఉపయోగాన్ని వివరించండి.**

జ. **లీచాట్‌లియర్ సూత్రం:** సమతాస్థితిలో గల ఒక వ్యవస్థ సమతాస్థితిని ప్రభావితంచేసే అంశాలైన గాఢత, పీడనం లేదా ఉష్ణోగ్రతలను మార్పుచేస్తే ఆ మార్పు ప్రభావం తగ్గించేవైపుకు లేదా రద్దుపరిచే వైపుకు సమతాస్థితి స్థానం జరుగుతుంది.

**హేబర్ విధానంలో అమ్మోనియా తయారి**

$N_{2(వా)} + 3H_{2(వా)} \rightleftharpoons 2\,NH_{3(వా)}$ ;   $\Delta H = -92kJ$

1. **ఉష్ణోగ్రత ప్రభావము:** అమ్మోనియా ఏర్పడే చర్య ఉష్ణమోచక చర్య. కాబట్టి అమ్మోనియా అధిక దిగుబడికి తక్కువ ఉష్ణోగ్రతను ఉపయోగించాలి. కాని తక్కువ ఉష్ణోగ్రత వద్ద $N_2$ మరియు $H_2$ లు చర్య జరపవు. కావున అమ్మోనియా అధిక దిగుబడికి మధ్యస్థ ఉష్ణోగ్రత (725K - 775K) ను ఉపయోగించాలి.
2. **పీడన ప్రభావము:** అమ్మోనియే ఏర్పడే పురోగామి చర్యలో మోల్‌ల సంఖ్య తగ్గుతుంది ($4 \rightarrow 2$). కాబట్టి అమ్మోనియా అధిక దిగుబడికి అధిక పీడనం ఉపయోగించాలి. కాబట్టి హేబర్ విధానంలో 200−500 ఎట్మాస్ఫియర్ల పీడనాన్ని ఉపయోగించాలి.

**$NH_3$ అధిక దిగుబడికి అనుకూల పరిస్థితులు**

| | | | |
|---|---|---|---|
| పీడనం | : 200-500 atm | ఉష్ణోగ్రత | : 725-775K |
| ఉత్ప్రేరకం | : ఐరన్ (Fe) | ప్రవర్ధకం | : మాలిబ్డినం (Mo) |

యూనిట్ **8**

# హైడ్రోజన్ - దాని సమ్మేళనాలు

## అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. హైడ్రైడ్ అంటే నిర్వచనం చెప్పండి. ఎన్ని రకాల హైడ్రైడ్‌లు ఉన్నాయి? వాటి పేర్లను చెప్పండి.**

జ. హైడ్రోజన్ ఇతర మూలకాలతో ఏర్పరచే ద్విగుణాత్మక సమ్మేళనాలను హైడ్రైడ్‌లు అంటారు. ఇవి మూడు రకాలు.

(ఎ) అయానిక హైడ్రైడ్‌లు, ఉదా: LiH, NaH

(బి) సమయోజనీయ హైడ్రైడ్‌లు, ఉదా: $CH_4$, $NH_3$

(సి) లోహ హైడ్రైడ్‌లు, ఉదా: $LiH_{2.87}$

**2. 'స్వయం ప్రోటోలసిస్' అంటే మీకేమి తెలుస్తుంది? నీటి స్వయం ప్రోటోలసిస్‌కి సమీకరణాన్ని రాయండి.**

జ. నీరు స్వయం అయనీకరణం చెందే ధర్మాన్ని 'స్వయం ప్రోటోలసిస్' అంటారు. నీటి స్వయం ప్రోటోలసిస్ చర్యను కింది విధంగా రాయవచ్చు.

ఉదా: 1. $H_2O_{(ద్ర)} + H_2O_{(ద్ర)} \rightleftharpoons H_3O^+_{(జ.ద్ర)} + OH^-_{(జ.ద్ర)}$

**3. బ్రాన్‌స్టెడ్ సిద్ధాంతపరంగా నీరు ద్విస్వభావం గల పదార్థం. దీనిని మీరు ఎట్లా వివరిస్తారు?**

జ. బ్రాన్‌స్టెడ్ సిద్ధాంతం ప్రకారం ప్రోటాన్ దాత ఆమ్లంగాను ప్రోటాన్ స్వీకర్త క్షారంగాను పనిచేస్తాయి.
నీరు $NH_3$ కు ప్రోటాన్‌ను దానం చేసి ఆమ్లంగా పనిచేస్తుంది.

$$\underset{\text{ఆమ్లం}}{H_2O} + NH_3 \rightleftharpoons OH^- + NH_4^+$$

నీరు $H_2S$ నుంచి ప్రోటాన్‌ను స్వీకరించి క్షారంగాను పనిచేస్తుంది.

$$\underset{\text{క్షారం}}{H_2O} + H_2S \rightleftharpoons H_3O^+ + HS^-$$

కావున నీరు ద్విస్వభావం గల పదార్థం.

(4) హైడ్రోజన్‌ను ఆక్సిజన్ సమక్షంలో మండిస్తే "ఆక్సి–హైడ్రోజన్ బ్లోటార్చ్" ఏర్పడును. ఈ జ్వాలను క్వార్ట్జ్, ప్లాటినమ్ లోహాల వెల్డింగ్‌లలో ఉపయోగిస్తారు.

(5) హైడ్రోజన్‌ను దహనం చెందినపుడు ఎలాంటి వ్యర్థ కాలుష్యాలు విడుదలకావు. అంతేకాకుండా ఇది పెట్రోల్ కన్న మంచి ఇంధనంగా పనిచేయును.

**10. కింది వాటిని సరైన ఉదాహరణలలో వివరించండి.**

**(a) ఎలక్ట్రాన్ కొరత గల హైడ్రైడ్‌లు (b) ఎలక్ట్రాన్ కచ్చితంగా ఉన్న హైడ్రైడ్‌లు**

**(c) ఎలక్ట్రాన్‌లు అధికంగా గల హైడ్రైడ్‌లు**

జ. **(a) ఎలక్ట్రాన్ కొరత గల హైడ్రైడ్‌లు:** లూయిస్ నిర్మాణాలను సాంప్రదాయక పద్ధతిలో రాయటానికి కావలసిన ఎలక్ట్రాన్‌ల కన్న తక్కువ ఎలక్ట్రాన్లు గల హైడ్రైడ్‌లను ఎలక్ట్రాన్ కొరత గల హైడ్రైడ్‌లు అంటారు.

ఉదా: $B_2H_6$ (డై బోరేన్)

13 వ గ్రూపు మూలకాలన్నీ ఎలక్ట్రాన్ కొరత గల హైడ్రైడ్‌లను ఏర్పరిచి లూయీ ఆమ్లాలుగా పనిచేస్తాయి.

**(b) ఎలక్ట్రాన్ కచ్చితంగా ఉన్న హైడ్రైడ్‌లు:** లూయిస్ నిర్మాణాలను సాంప్రదాయక పద్ధతిలో రాయటానికి సరిపడ ఎలక్ట్రాన్‌లు గల హైడ్రైడ్‌లను ఎలక్ట్రాన్‌లు ఖచ్చితంగా గల హైడ్రైడ్‌లు అంటారు.

ఉదా: $CH_4$ (మీథేన్)

14 వ గ్రూపు మూలకాలన్నీ ఎలక్ట్రాన్ కచ్చితంగా గల హైడ్రైడ్‌లను ఏర్పరుస్తాయి.

**(c) ఎలక్ట్రాన్‌లు అధికంగా గల హైడ్రైడ్‌లు:** లూయిస్ నిర్మాణాలను సాంప్రదాయక పద్ధతిలో రాయటానికి కావలసిన ఎలక్ట్రాన్‌ల కన్న అధిక ఎలక్ట్రాన్లు గల హైడ్రైడ్‌లను ఎలక్ట్రాన్‌లు అధికంగా గల హైడ్రైడ్‌లు అంటారు. 15–17 గ్రూపుల మూలకాలు ఈవిధమైన సమ్మేళనాలను ఏర్పరుస్తాయి.

ఉదా: $NH_3$, $H_2O$

**11. కఠినజలం, మృదుజలం అంటే వివరించండి. అయాన్ వినిమయ పద్ధతి లేదా జియోలైట్ పద్ధతి లేదా పెర్‌ముటిట్ ప్రక్రియ ద్వారా నీటి కఠినత్వాన్ని ఎలా తొలగిస్తారు?**

జ. **కఠినజలం:** సబ్బుతో త్వరగా నురుగును ఇవ్వని జలాన్ని కఠినజలం అంటారు.

**మృదుజలం:** సబ్బుతో తేలికగా నురుగును ఇచ్చే జలాన్ని మృదుజలం అంటారు.

క్లోరైడ్, బైకార్బొనేట్, సల్ఫేట్‌లుగా కాల్షియం, మెగ్నీషియంల లవణాలు ఉన్న జలాన్ని కఠినజలం అంటారు.

**అయాన్ వినిమయ పద్ధతి లేదా జియోలైట్ పద్ధతి లేదా పెర్‌ముటిట్ ప్రక్రియ:** ఆర్ద్ర సోడియం అల్యూమినియం సిలికేట్ ($NaAlSiO_4$)నే జియోలైట్ లేదా పెరముటిట్ అంటారు. దీనిని క్లుప్తంగా NaZ అని రాస్తారు. దీనిని కఠిన జలానికి కలిపినపుడు వినిమయ చర్యలు జరుగుతాయి.

$$2\,NaZ + M^{2+} \rightarrow MZ_2 + 2\,Na^+ \ (M = Mg, Ca)$$

జియోలైట్‌లో ఉన్న సోడియం అంతా వినిమయమైతే అది వ్యయమైపోతుంది. దీనిని సజల NaCl ద్రావణంతో చర్య జరిపి పునరుద్ధరించవచ్చు.

$$MZ_2 + 2\,NaCl \rightarrow 2\,NaZ + MCl_2$$

*****

(ii) గ్రూపులోని ఇతర మూలకాల ఆక్సైడ్‌లు, హైడ్రాక్సైడ్‌ల వలె కాకుండా బెరీలియమ్ ఆక్సైడ్, హైడ్రాక్సైడ్‌లు ద్విస్వభావాన్ని ప్రదర్శిస్తాయి.

(iii) బెరీలియమ్ సమన్వయ సంఖ్య నాలుగు. కానీ గ్రూపులోని మిగతా మూలకాలు వాటి d-ఆర్బిటాళ్ళను ఉపయోగించుకొని సమన్వయ సంఖ్య ఆరు ప్రదర్శించవచ్చు.

(iv) బెరీలియమ్ సంశ్లిష్టాలను ఏర్పరచగలదు. కానీ గ్రూపులోని మిగిలిన మూలకాలు సంశ్లిష్టాలను ఏర్పరచలేవు.

**13. Be, Al తో కర్ణ సంబంధం కలిగివుంటుంది. చర్చించండి.**

జ. $Be^{2+}$ మరియు $Al^{3+}$ అయాన్‌ల విద్యుదావేశం, వ్యాసార్థాల నిష్పత్తి దాదాపు సమానం కాబట్టి క్రింద తెలిపిన విధంగా Be కొన్ని ధర్మాల్లో Al ని పోలి ఉంటుంది.

(i) బెరీలియమ్ హైడ్రాక్సైడ్ అధిక పరిమాణంలో తీసుకున్న క్షారంలో కరిగి బేరిలేట్ అయాన్‌ను ఏర్పరుస్తుంది. అలాగే అల్యూమినియం హైడ్రాక్సైడ్ కూడా క్షారంలో కరిగి అల్యూమినేట్ అయాన్‌ను ఇస్తుంది.

(ii) లోహాల ఉపరితలంపై ఆక్సైడ్ పొర ఏర్పడడం వల్ల Be మరియు Al లు ఆమ్లాలతో చర్య జరపవు.

(iii) Be, Al అయాన్‌లు రెండూ $BeF_4^{2-}$, $AlF_6^{3-}$ సంశ్లిష్టాలను ఏర్పరచడానికి సానుకూలతను చూపిస్తాయి.

(iv) వాయు ప్రావస్థలో బెరీలియమ్, అల్యూమినియమ్ క్లోరైడ్‌లకు $Cl^-$ వంతెన నిర్మాణాలు వుంటాయి. ఈ రెండు క్లోరైడ్‌లు కర్బన ద్రావణులలో కరుగుతాయి మరియు ఇవి బలమైన లూయీ ఆమ్లాలు.

*****

యూనిట్ **11**

# p - బ్లాక్ మూలకాలు - గ్రూపు 14

## అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. ఈక్రింది వాటిలో కార్బన్ సంకరీకరణాన్ని సూచించండి.**

**(ఎ) వజ్రం (బి) గ్రాఫైట్ (సి) పుల్లరీన్ (డి) $CO_3^{-2}$**

జ.

| సమ్మేళనం | కార్బన్ సంకరీకరణం |
|---|---|
| (ఎ) వజ్రం | $sp^3$ సంకరీకరణం |
| (బి) గ్రాఫైట్ | $sp^2$ సంకరీకరణం |
| (సి) పుల్లరీన్ | $sp^2$ సంకరీకరణం |
| (డి) $CO_3^{-2}$ | $sp^2$ సంకరీకరణం |

**2. CO ఎందుకు విషపూరితమైంది ?**

జ. CO రక్తంలోని హిమోగ్లోబిన్‌తో చర్య జరిపి స్థిరమైన కార్బాక్సిహిమోగ్లోబిన్ సంశ్లిష్టాన్ని ఏర్పరుస్తుంది. ఇది హిమోగ్లోబిన్ శరీరంలోని అవయవాలకు ఆక్సిజన్ తీసుకొనిపోకుండా అడ్డుకుంటుంది. ఫలితంగా మరణం సంభవిస్తుంది. కాబట్టి కార్బన్‌మోనాక్సైడ్ (CO) విషపూరితమైనది.

**3. రూపాంతరత అంటే ఏమిటి ? స్ఫటిక రూపాల్లోని కార్బన్ భిన్న రూపాంతరాలను తెలపండి.**

జ. ఒక మూలకం ఒకటి కంటే ఎక్కువ రూపాల్లో ఉండి, ఒకే రసాయన ధర్మాలు, భిన్న భౌతిక ధర్మాలను ప్రదర్శించడాన్ని రూపాంతరత అని అంటారు. డైమండ్ మరియు గ్రాఫైట్ కార్బన్ స్ఫటిక రూపాంతరాలు.

**4. గ్రూపు 14 మూలకాల బాహ్య ఎలక్ట్రాన్ విన్యాసాన్ని రాయండి.**

జ. గ్రూపు 14 మూలకాల బాహ్య ఎలక్ట్రాన్ విన్యాసము $ns^2np^2$.

**5. గ్రాఫైట్ కందెనగా ఎట్లా పనిచేస్తుంది ?**

జ. గ్రాఫైట్‌లో పొరల నిర్మాణం ఉంటుంది. బలహీనమైన వాండర్ వాల్ బలాల ద్వారా వివిధ పొరలు కలిసి ఉంటాయి. విభిన్న గ్రాఫైట్ పొరలు ఒకదానిపై ఒకటి జారిపోతాయి కాబట్టి ఇది కందెనగా పనిచేస్తుంది.

బంధాలను విచ్ఛిన్నం చేయడానికి చాలా అధికశక్తి అవసరం అవుతుంది. కాబట్టి వజ్రం అత్యంత కఠినంగా ఉండి అపఘర్షకంగా ఉపయోగపడుతుంది.

**11. గ్రూపు 14 లో కార్బన్ అసంగత స్వభావాన్ని గురించి రాయండి.**

జ. కార్బన్ 14వ గ్రూపులోని ఇతర మూలకాలతో పోలిస్తే క్రింది కారణాల వల్ల అసంగత స్వభావాన్ని కలిగివుంటుంది.

(i) అల్ప పరిమాణం

(ii) అధిక ఋణవిద్యుదాత్మకత

(iii) అధిక అయోనైజేషన్ ఎంథాల్పి

(iv) d ఆర్బిటాళ్ళు లేకపోవడం

(a) కార్బన్ గరిష్ట సంయోజకత నాలుగు. కానీ d ఆర్బిటాళ్ళు అందుబాటులో ఉండడంవల్ల గ్రూపులోని మిగతా మూలకాలు గరిష్ట సంయోజగతను నాలుగు కంటే ఎక్కువ విస్తరింపచేసుకోగలవు.

(b) కార్బన్ తన పరమాణువుల మధ్యగానీ, తక్కువ పరిమాణం, అధిక ఋణవిద్యుదాత్మకత గల ఇతర మూలక పరమాణువులలో గానీ $p\pi$-$p\pi$ బంధాలను ఏర్పరచే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.

ఉదా: $C \equiv C, C = O, C \equiv N$


(c) గ్రూపులోని మిగతా మూలకాలతో పోలిస్తే కార్బన్ అధిక శృంఖలత్వం లేదా కాటినేషన్ ధర్మాన్ని ప్రదర్శిస్తుంది. శృంఖలత్వం క్రమం $C >> Si > Ge = Sn$.

లెడ్ శృంఖలత్వాన్ని చూపదు.

(d) కార్బన్ బహుబంధాలను ఏర్పరస్తుంది. కానీ గ్రూపులోని మిగతా మూలకాలు బహుబంధాలను ఏర్పరచలేవు.

*****

**C)** బెంజీన్, $CH_3Cl$, అనార్ద్ర $AlCl_3$ చర్య జరిపి మిథైల్ బెంజీన్ ఏర్పడుతుంది




**A = ఎసిటిలీన్ - $C_2H_2$**

**B = బెంజీన్**

**C = మిథైల్ బెంజీన్**

**7. కింది చర్యలో ఏర్పడిన A, B, C ఉత్పన్నాల పేర్లను రాసి, చర్యా సమీకరణాన్ని రాయండి.**

$$\text{ఎథిలీన్} \xrightarrow{Br_2/CCl_4} \mathbf{A} \xrightarrow{\text{AlC.KOH}} \mathbf{B} \xrightarrow{Br_2} \mathbf{C}$$

జ. 1) ఎథిలిన్ బ్రోమిన్‌తో చర్యజరిపి 1,2-డైబ్రోమోఈథేన్‌ను (A) ఏర్పరుస్తుంది.

$$C_2H_4 + Br_2 \rightarrow \underset{Br}{\underset{|}{CH_2}} - \underset{Br}{\underset{|}{CH_2}}$$

2) 1,2-డైబ్రోమోఈథేన్ (A) ఆల్కహాలిక్ KOH తో చర్య జరిపి ఎసిటిలీన్ (B) ను ఏర్పరుస్తుంది.

$$\underset{Br}{\underset{|}{CH_2}} - \underset{Br}{\underset{|}{CH_2}} \xrightarrow[\substack{-2KBr \\ -2H_2O}]{\text{AlC.KOH}} HC \equiv CH$$

3) ఎసిటిలీన్ (B) బ్రోమిన్‌తో చర్య జరిపి 1,1,2,2-టెట్రాబ్రోమోఈథేన్‌ను ఏర్పరుస్తుంది.

$$HC \equiv CH + 2\,Br_2 \longrightarrow \underset{Br_2}{\underset{|}{CH}} - \underset{Br_2}{\underset{|}{CH}}$$

ఇక్కడ, A = 1,2-డైబ్రోమోఈథేన్

B = ఎసిటలీన్

C = 1,1,2,2-టెట్రాబ్రోమో ఈథేన్

**8. ఎసిటిలీన్ a) బ్రోమిన్, b) హైడ్రోజన్ ఎట్లా చర్య జరుపుతుంది? వీటికి సమీకరణాలు రాయండి.**

జ. a) ఎసిటిలీన్ బ్రోమిన్‌తో చర్య జరిపి 1,2-డైబ్రోమో ఎథిలిన్‌ను మరియు 1,1,2,2-టెట్రాబ్రోమో ఈథేన్‌ను ఏర్పరుస్తుంది.

$$H - C \equiv C - H + Br_2 \xrightarrow{CCl_4} \underset{Br}{\underset{|}{HC}} = \underset{Br}{\underset{|}{CH}} \xrightarrow[CCl_4]{Br_2} \underset{Br_2}{\underset{|}{CH}} - \underset{Br_2}{\underset{|}{CH}}$$

b) హైడ్రోజన్‌తో ఎసిటిలీన్ చర్యజరిపి ఈథేన్‌ను ఏర్పరుస్తుంది. (Ni ఉత్ప్రేరకమును వాడుతారు)

$$C_2H_2 + 2\,H_2 \xrightarrow{Ni} CH_3 - CH_3$$

**12. సోడియం ప్రొపనోయేట్ $Na(C_2H_5COO)$ ను సోడాలైమ్ (NaOH & CaO) తో వేడిచేస్తే ఏ ఉత్పన్నం ఏర్పడుతుంది ?**

జ. సోడియం ప్రొపనోయేట్‌ను సోడాలైమ్ (NaOH & CaO) తో వేడిచేస్తే డీకార్బాక్సిలేషన్ చర్యజరిగి ఈథేన్ ఏర్పడుతుంది

$$C_2H_5COONa + NaOH \xrightarrow[\Delta]{CaO} C_2H_6 + Na_2CO_3$$

**13. కింది సమ్మేళనాలకు IUPAC పేర్లను రాయండి.**

**(a)**  **(b)** $CH_2 = CH - C \equiv C - CH_3$

**(c)** $CH_3 - CH = C(CH_3)_2$ **(d)**  $- CH - CH - CH = CH$

**(e)** $CH_3 - CH = CH - CH_2 - CH = CH - \underset{\underset{C_2H_5}{|}}{CH} - CH_2 - CH = CH_2$

జ. a) 1,3–బ్యుటడయీన్

b) పెంట్–1–ఈన్–3–ఐన్

c) 2–మిథైల్–2–బ్యుటీన్

d) 4–ఫినైల్–1–బ్యుటీన్

e) 4–ఇథైల్–1,5,8–డెకాట్రైఈన్

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (8 మార్కులు)

**14. ఈథేన్‌ను తయారుచేసే రెండు పద్ధతులను, ఏవైనా ఈథేన్ మూడు చర్యలను రాయండి.**

జ. **ఈథేన్‌ను తయారుచేసే పద్ధతులు**

1. ఇథిలీన్‌ను Ni / Pt / Pd ఉత్ప్రేరకం సమక్షంలో హైడ్రోజన్‌తో చర్య జరిపిస్తే ఈథేన్ ఏర్పడుతుంది.

$$CH_2 = CH_2 + H_2 \xrightarrow{Ni / Pt / Pd} CH_3 - CH_3 \text{ (లేదా) } C_2H_6$$

2. ఇథైల్‌క్లోరైడ్ జింక్ మరియు సజల హైడ్రోక్లోరిక్ ఆమ్లం సమక్షంలో క్షయకరణం చెంది ఈథేన్‌ను ఏర్పరుస్తుంది.

$$CH_3 - CH_2 - Cl + H_2 \xrightarrow{Zn / H^+} C_2H_6 + HCl$$

**ఈథేన్ రసాయన చర్యలు**

1. సూర్యరశ్మి లేదా UV కిరణాల సమక్షంలో ఈథేన్, క్లోరిన్‌తో ప్రతిక్షేపణ చర్య జరిపి ఇథైల్ క్లోరైడ్‌ను ఏర్పరుస్తుంది.

$$C_2H_6 + Cl_2 \xrightarrow{h\nu} CH_3CH_2Cl + HCl$$

2. ఈథేన్‌ను గాలి లేదా ఆక్సిజన్ సమక్షంలో వేడిచేస్తే దహనచర్య జరిగి కార్బన్‌డైఆక్సైడ్ మరియు నీరు ఏర్పడి అధిక మొత్తంలో ఉష్ణశక్తి విడుదలవుతుంది.

$$2\,C_2H_6 + 7\,O_2 \rightarrow 4\,CO_2 + 6\,H_2O + \text{ఉష్ణం}$$

3. ఈథేన్‌ను మాంగనీస్ ఎసిటేట్ ఉత్ప్రేరకం సమక్షంలో అధిక పీడనం వద్ద నియంత్రిత ఆక్సిజన్ లేదా గాలితో వేడిచేస్తే ఇథనోయిక్ ఆమ్లం ఏర్పడుతుంది.

$$2\,C_2H_6 + 3\,O_2 \xrightarrow{Mn(CH_3COO)_2} 2\,CH_3COOH + 2\,H_2O$$

ఇథనోయిక్ ఆమ్లం

**15. ఇథిలీన్ తయారుచేయడానికి రెండు విధానాలు తెలుపండి.**

**(a) ఓజోన్** **(b) హైపోలస్ ఆమ్లం**

**(c) చల్లని, విలీన క్షార $KMnO_4$** **(d) అధిక పీడనం వద్ద $O_2$ తో వేడిచేయడం**

జ. **ఇథిలీన్‌ను తయారుచేసే పద్ధతులు**

1. చార్‌కోల్ అధిశోషిత పెల్లాడియం సమక్షంలో ఎసిటలీన్‌ను డైహైడ్రోజన్‌తో పాక్షిక క్షయకరణం చేస్తే ఇథిలీన్ ఏర్పడుతుంది.


$$C_2H_2 + H_2 \xrightarrow{Pd/C} CH_2 = CH_2 \text{ (or) } C_2H_4$$

2. గాఢ $H_2SO_4$ సమక్షంలో ఇథైల్ ఆల్కహాల్‌ను 170ºC కు వేడిచేస్తే ఇథిలీన్ ఏర్పడుతుంది.

$$CH_3CH_2OH \xrightarrow[170^{\circ}C]{conc.\ H_2SO_4} CH_2 = CH_2 + H_2O$$

**ఇథిలీన్ రసాయన చర్యలు**

1. **ఓజోన్‌తో చర్య :** ఇథిలీన్‌ను ఓజోన్‌తో చర్య జరిపిస్తే అస్థిరమైన ఇథిలీన్ ఓజోనైడ్‌ను ఏర్పరుస్తుంది. ఇది $Zn/H_2O$ సమక్షంలో వియోగంచెంది ఫార్మాల్డిహైడ్‌ను ఏర్పరుస్తుంది. దీనినే ఓజొనాలసిస్ చర్య అంటారు.





(or)

$$C_2H_4 + O_3 \rightarrow C_2H_4H_3 \xrightarrow{Zn + H_2O} 2\,HCHO + H_2O_2$$

ఫార్మాల్డిహైడ్

2. **హైపోహాలస్ ఆమ్లంతో చర్య :** ఇథిలీన్, హైపోహాలస్ ఆమ్లంతో చర్య జరిపి 2–హాలో ఇథనోల్‌ను ఏర్పరుస్తుంది.



2-హాలో ఇథనోల్

2. 1,2-డైబ్రోమోఈథేన్‌ను ఆల్కహాలిక్ పొటాషియం హైడ్రాక్సైడ్‌తో చర్యజరిపిస్తే వినైల్ బ్రోమైడ్ ఏర్పడుతుంది. దీనిని సోడాలైమ్‌తో చర్యజరిపితే ఎసిటిలిన్‌ను ఏర్పరుస్తుంది.


$$CH_2Br.CH_2Br + KOH \longrightarrow \underset{\text{వినైల్‌బ్రోమైడ్}}{CH_2 = CHBr} \xrightarrow{NaNH_2} \underset{\text{ఎసిటిలీన్}}{C_2H_2}$$

**ఎసిటిలీన్ రసాయన చర్యలు**

1. **నీటితో చర్య :** ఎసిటిలీన్ మెర్క్యూరిక్ సల్ఫేట్, విలీన సల్ఫ్యూరికామ్లం సమక్షంలో 333K ఉష్ణోగ్రత వద్ద నీటితో చర్యజరిపి మొదట వినైల్ ఆల్కహాల్‌ను, చివరకు ఎసిటాల్డిహైడ్‌ను ఏర్పరుస్తుంది.


$$C_2H_2 + H_2O \xrightarrow[333K]{Hg^{2+} / H^+} CH_2 = CH - OH \rightleftharpoons CH_3CHO$$

2. **ఓజోన్‌తో చర్య :** ఎసిటిలీన్‌ను ఓజోన్‌తో చర్యజరిపిస్తే ఎసిటిలీన్ ఓజోనైడ్‌ను ఏర్పరుస్తుంది. దీనిని జింక్ సమక్షంలో నీటితో చర్య జరిపితే గ్లైఆగ్జాల్ ఏర్పడుతుంది.





**18. ఎసిటలీన్ నుండి బెంజీన్ ఎలా పొందాలి? సంబంధిత సమీకరణం ఇవ్వండి. హాలోజనేషన్, ఆల్కైలేషన్, ఎసైలేషన్, నైట్రేషన్ మరియు బెంజీన్ సల్ఫోనేషన్ గురించి వివరించండి.**

జ. ఎసిటలీన్ 873 K వద్ద ఎర్రని ఇనుప గొట్టం గుండా పంపినప్పుడు చక్రీయ పాలిమరైజేషన్ ప్రక్రియ ద్వారా, ఎసిటలిన్ నుండి బెంజీన్ తయారు చేయబడుతుంది.




**హాలోజెనేషన్ –** బెంజీన్, అనార్ద్ర $AlCl_3/FeCl_3$ వంటి లూయీ ఆమ్లాల సమక్షంలో హాలోజన్‌లతో చర్యజరిపి హాలోబెంజీన్‌లను ఏర్పరుస్తాయి. దీనినే హాలోజినేషన్ చర్య అంటారు.




**ఆల్కైలేషన్ –** బెంజీన్ అనార్ద్ర $AlCl_3$ సమక్షంలో ఆల్కైల్‌హాలైడ్‌తో చర్యజరిపి ఆల్కైల్ బెంజీన్‌ను ఏర్పరచడాన్ని ఫ్రెడల్‌క్రాఫ్ట్ ఆల్కైలేషన్ చర్య అంటారు.

బెంజీన్ $CH_3Cl$ అనార్ద్ర $AlCl_3$ చర్య జరిపి మిథైల్ బెంజీన్ ఏర్పడుతుంది

